teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 229 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 23 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## గ్లోబల్ ఈవెంట్‌లో నగ్న రాజకీయాలా..?



కాంగ్రెస్ తీరుపై ప్రధాని మోదీ నిప్పులు

భారత మండపం ఘటనపై ఆగ్రహం

05



## ఆపరేషన్ త్రాషి-I సక్సెస్

కిష్త్వార్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం

ముగిసిన భారీ ఎన్‌కౌంటర్

జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా బలగాల విజయం



భారత బలగాలు, రాష్ట్ర పోలీసులతో కలిసి నిర్వహించిన 'ఆపరేషన్ త్రాషి-I' విజయవంతం అయింది. ఉగ్రవాదులు ఉన్నారనే పక్కా సమచారంతో జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లా లో ఆదివారం భద్రతా బలగాలు 'ఆపరేషన్ త్రాషి-I'చేపట్టి భారీ విజయం సాదించారు.



## ముగిసిన టీజీ సెట్

సజావుగా 5వ తరగతి ప్రవేశ పరీక్ష

1.72 లక్షల మంది విద్యార్థులు హాజరు

గురుకుల విద్యపై పెరిగిన ఆసక్తి

.. వివరాలు 2లో



## కుల వివక్షతో పసిపాప మృతి అమానుషం

కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై కవిత ఆగ్రహం

తెలంగాణ జాగృతి తీవ్ర ఖండన

రజక కుటుంబంపై దాడిని తప్పుబట్టిన కవిత

బాధితులకు ఫోన్ ద్వారా పరామర్శ

.. వివరాలు 2లో

## ఇక వాట్సాప్‌లోనే టీజీఎస్‌పీడీసీఎల్ సేవలు

సేవలను ప్రారంభించిన టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ

ఒక్క నంబర్‌తో అన్ని సేవలు




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తన వినియోగదారులకు మరింత సమర్థవంతమైన, సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఈ దిశగా వినియోగదారులు విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్

మిగతా 2 లో



## 45 ఏళ్ల అజ్ఞాతవాసానికి స్వస్తి..?

జనజీవన స్రవంతిలోకి మావోయిస్టు అగ్రనేత రాజిరెడ్డి

ఎస్ఐబీ ముందు లొంగుబాటు

రాజిరెడ్డి అలియాస్ సత్తెన్న లొంగుబాటుపై సర్వత్రా చర్చ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐబీ ముందు లొంగిపోయిన మావోయిస్టు కీలక నేతల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరు ఉన్నారు. వారిలో ఒక్కరు మంథని నియోజకవర్గానికి చెందిన మావోయిస్టు కీలక

మిగతా 2 లో

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్




- తార్నాకలో హైటెన్షన్
- కామారెడ్డి యాత్రకు బ్రేక్
- పర్మిషన్ లేదంటూ రాంచందర్ రావును అడ్డుకున్న పోలీసులు
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

## కాంగ్రెస్ ఏటీఎంగా తెలంగాణ

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటు విమర్శలు.. దోపిడీని నిస్సిగ్గుగా ఒప్పుకున్నారు

గాంధీ కుటుంబానికి రూ. 1000 కోట్లు ఇస్తామన్న వ్యాఖ్యలపై ధ్వజం



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలంతా తలో చెయ్యి వేసి ఒక వెయ్యి కోట్లు పోగు చేసి రాహుల్ గాంధీ కుటుంబానికి ఇచ్చే సామర్థ్యం ఉందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్

మిగతా 2 లో





## దేవాదుల ప్రాజెక్టు సందర్శనలో సీఎం రేవంత్‌రెడ్డి

రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

గత పదేళ్ల నిర్లక్ష్యంపై ధ్వజం

ములుగు, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని

మిగతా 4 లో

## హైడ్రా భారీ విజయం



- రూ. 70 వేల కోట్ల విలువైన భూమి స్వాధీనం
- ప్రజా వినియోగానికి ఆక్రమిత భూములు
- స్వాధీన స్థలాల్లో పార్కులు, విద్యా సంస్థల ఏర్పాటు

## మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం



సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు

ఎంపీఆర్ అపార్ట్‌మెంట్ వాసులతో మాజీ మంత్రి భేటీ

పేదల ఇళ్లు కూల్చితే ఊరుకోమని హెచ్చరిక

## హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి "సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం"

ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించనున్న సీఎం

# ఆపరేషన్ త్రాషి-I సక్సెస్





న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): భారత బలగాలు, రాష్ట్ర పోలీసులతో కలిసి నిర్వహించిన 'ఆపరేషన్ త్రాషి-I' విజయవంతం అయింది. ఉగ్రవాదులు ఉన్నారనే పక్కా సమాచారంతో జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లా లో ఆదివారం భద్రతా బలగాలు 'ఆపరేషన్ త్రాషి-I'చేపట్టి భారీ విజయం సాదించారు. ఈ ఆపరేషన్‌లో ఉదయం ఇద్దరు ఉగ్రవాదులు హతం కాగా, తాజాగా నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో మూడవ ఉగ్రవాదిని కూడా భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. భారత సైన్యానికి చెందిన వైట్ నైట్ కోర్ప్స్, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ బలగాలు అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో ఈ ఆపరేషన్‌ను సమన్వయంతో నిర్వహించాయి. ఈ ఎన్ కౌంటర్‌లో హతమైన మూడవ ఉగ్రవాది మృతదేహాన్ని, అతడి వద్ద ఉన్న ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. స్థిరత్వాన్ని దెబ్బతీయాలని చూసే వారికి ఎక్కడా ఆశ్రయం ఉండదు అని వైట్ నైట్ కోర్ప్స్ ఎక్స్ వేదికగా హెచ్చరించింది. ఈ ప్రాంతంలో ఇంకా ఎవరైనా ఉగ్రవాదులు నక్కి ఉన్నారా అనే కోణంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ప్రస్తుతం కిష్త్వార్ జిల్లాలో కర్ఫ్యూ వాతావరణం కొనసాగుతోంది.

# కాంగ్రెస్ ఏటీఎంగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక ట్వీట్ పెట్టారు. రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎం లాగా మారింది అని మేమెన్నో సార్లు చెప్పిన విషయం ఇప్పుడు సాక్షాత్తూ రేవంత్ రెడ్డే నిస్సిగ్గుగా ఒప్పుకున్నాడు. రైతన్నలకు, మహిళలకు, యువతకు, అవ్వాతాతలకు ఉద్యోగస్తులకు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఇచ్చిన 420 హామీల అమలుకేమో రూపాయి లేదంటాడు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇండ్లను, లగచర్లలో గిరిజనుల భూమిని, హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూమిని, హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూమిని, అనుముల బ్రదర్స్ కలిసి ఆంబుక్క పడుతున్నారు. రెండేళ్లలోనే మూడు లక్షల కోట్ల అప్పు తెచ్చి రాష్ట్రంలో ఒక్క ఇటుక కూడా పేర్చలేదీ సర్కారు. చేస్తున్నదల్లా దండుపాళ్యం ముఠాలాగా తెలంగాణను దోచుకోవడం, స్వంతానికి దాచుకోవడం. పదవిని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి సంచులు మోయడం' అని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.





# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు "రాంచందర్ రావు అరెస్ట్"

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు రావును పోలీసులు అరెస్ట్ చేశారు. కామారెడ్డి వెళ్లేందుకు బయలుదేరిన ఆయనను పర్మిషన్ లేదని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో తార్నాకలోని ఆయన ఇంటివద్దకు భారీగా కార్యకర్తలు చేరుకోగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కామారెడ్డి వెళ్లి తీరుతానని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ క్రమంలో రాంచందర్ రావు, పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బీజేపీ ముఖ్యనాయకుల ఇళ్ల వద్ద పోలీసులు మోహరించారు. ఎవరూ కామారెడ్డి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. ఇదిలా ఉంటే కామారెడ్డిలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా వాతావరణం కనిపిస్తోంది. నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీకి బహిరంగ సవాల్ చేశారు. కలెక్టరేట్ వద్ద అన్ని విషయాలు తేల్చుకుందామని అన్నారు. ఈ ఉద్రిక్తత నేపథ్యంలోనే రాంచందర్ రావు కామారెడ్డికి వెళ్లేందుకు ప్రయత్నించగా ఉదయం నుండి ఆయన ఇంటివద్ద పోలీసులు మోహరించి అరెస్ట్ చేశారు.

# 45 ఏళ్ల అజ్ఞాతవాసానికి స్వస్తి..?

మొదటి పేజీ తరువాయి



నేత. రాజిరెడ్డి స్వగ్రామం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్రుల్లపల్లి గ్రామం. మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి 45 ఏళ్లకు పైగా సుదీర్ఘకాలం సాయుధ పోరాటంలో పాల్గొంటూ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఉద్యమంలో తనదైన ముద్ర వేశారు. లొంగిపోయారనే వార్త వినగానే బంధు, మిత్ర వర్గాలు ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. వనం విడిచి జనములోకి రానున్న తరుణంలో ఆయన లొంగుబాటు విషయం పై మంథనిలో సర్వత్రా చర్చ జరుగుతోంది. మరో రెండు రోజుల్లో రాజిరెడ్డి లొంగుబాటు విషయాన్ని పోలీసులు అధికారికంగా వెల్లడించనున్నారు. మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తెన్న, సాయన్న, మీసాల సాయన్న, సంగ్రాం, సాగర్, అశోక్, దేశ్‌పాండే పేర్లతో దళంలో ఉన్నాడు. మావోయిస్టు ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించాడు. ఆయన పై రాష్ట్రాల్లో పలు కేసులతో పాటు రివార్డులు కూడా ఉన్నాయి.

## విప్లవ భావాలకు ఆకర్షితుడై

1975-77 మధ్యకాలంలో రాడికల్ యూనియన్‌లోచరాజిరెడ్డి పనిచేశారు. ఇంటర్ చదివే రోజుల్లో ఓ కేసులో అరెస్టై వరంగల్ జైలుకు వెళ్లారు. అక్కడ శిక్ష అనుభవిస్తున్న అప్పటి పీపుల్స్ వార్ సిద్ధాంతకర్త కొండపల్లి సీతారామయ్యతో పరిచయం ఏర్పడింది. దీంతో జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత విప్లవ భావాలకు ఆకర్షితుడై అడవి బాట పట్టారు. రాజిరెడ్డి, ఆయన తమ్ముడు బీమా రెడ్డికి ఉద్యోగం కోసం సింగరేణి నుంచి కాల్ లెటర్లు కూడా వచ్చాయి. అయితే రాజిరెడ్డి ఆ కాల్ లెటర్‌ను పక్కన పెట్టి అడవి బాటనే ఎంచుకున్నారు. రాజిరెడ్డి దళంలో పనిచేస్తున్న సభ్యురాలినే వివాహం చేసుకున్నారు. తన కుమార్తె సంరక్షణను చిన్నప్పుడే తన తమ్ముడికి అప్పగించారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. ప్రొఫెసర్ కాశీమును ఆమె వివాహం చేసుకున్నారు

. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజిరెడ్డి కుమార్తె స్నేహలత రెడ్డి రాసిన వ్యాసం అప్పట్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

# ఇక వాట్సాప్‌లోనే "టీజీఎస్‌పీడీసీఎల్ సేవలు"




మొదటి పేజీ తరువాయి

చాట్‌బాట్ సేవలను ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని ఎఱ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సేవ ద్వారా వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా విద్యుత్‌కు సంబంధించిన సమాచారాన్ని వేగంగా పొందగలుగుతారు. ప్రతి వినియోగదారుడు ఈ నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవడం ద్వారా విద్యుత్ సేవలను మరింత సులభంగా, సురక్షింతంగా వినియోగించుకోవచ్చని సంస్థ పేర్కొంది.

# ముగిసిన టీజీ సెట్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ సెట్-2026 కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలోని 492 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగా, మొత్తం 1,72,842 మంది విద్యార్థులు హాజరయ్యారని టీజీ సెట్-2026 చీఫ్ కన్వీనర్, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి ఎస్. కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీజీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీఆర్‌ఈఐఎస్, ఎంపీజేపీటీబీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ సంస్థల పరిధిలోని గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకూ, అలాగే 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకూ ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 1,82,061 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, అందులో 1,72,842 మంది (94.93 శాతం) పరీక్షకు హాజరయ్యారని, 9,219 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ అధిక శాతం హాజరు గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశం పొందాలనే విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉన్న ఆసక్తిని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఎస్. కృష్ణ ఆదిత్య అన్నారు. పరీక్షను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా అధికారులు, పరీక్షా కేంద్రాల సిబ్బంది, పోలీసు శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కుల వివక్షతో పసిపాప మృతి అమానుషం



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిని తెలంగాణ జాగృతి తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా కీలక విషయాలు పంచుకున్నారు. పాప కుటుంబంతో మాట్లాడి ధైర్యం చెప్పాము. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దాడికి కారణమైన నిందితులను తప్పించేందుకు నామమాత్రపు కేసులు పెట్టి రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## పసి పాప మృతికి కారణమైన వారిపై చర్యలు

పసి పాప మృతికి కారణమైన వారిపై బీఎన్ఎస్ 106(1), బీఎన్ఎస్ 316(3), జువెనైల్ జస్టిస్ యాక్ట్ 75 ప్రకారం కేసులు పెట్టి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులవివక్షతో రజక కుటుంబంపై దాడి చేసి పసి బిడ్డ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ ఎస్పీతో ఫోన్‌లో డిమాండ్ చేశామని వెల్లడించారు.

# మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం



హైదరాబాద్, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్ ): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌వాసులు, మూసీ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీఆర్ అపార్ట్‌మెంట్స్ తో కేసీఆర్‌కు దగ్గర సంబంధం ఉందని అన్నారు. ఈ అపార్ట్‌మెంట్‌లకు కేసీఆర్ మంచినీళ్లు అందించారని చెప్పారు. కేసీఆర్ అపార్ట్‌మెంట్ లను నిలబెడితే రేవంత్ రెడ్డి కూల్చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి మూసీ సుందరీకరణపై ఒక విధానం, ఒక పాలసీ లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మూసీలోకి మురికినీరు రాకుండా రూ.4వేల కోట్లు ఖర్చు చేసి 38 ఎస్టీపీలు నిర్మించిందన్నారు. ఆరోజే కేసీఆర్ కాళేశ్వరం నుండి గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలపాలని డీపీఆర్ తయారు చేశామన్నారు. మూసీ అభివృద్ధిని తాము అడ్డుకోవడంలేదని, కానీ మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం వద్దన్నారు. పేదల ఇళ్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుక రియల్ వ్యాపారం ఉంటుందన్నారు. రెండేళ్ల క్రితం సెంట్రల్ యూనివర్శిటీ భూములు లాక్కుంటానని చెప్పాడన్నారు. హిల్ట్ స్కామ్ పాలసీతోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకున్నాడని అన్నారు. ఫ్యూచర్ సిటీగామార్చి రియల్ వ్యాపారానికి తెరలేపారన్నారు. ఇప్పుడు మూసీ పేరుతోనూ అదే జరుగుతుందని విమర్శించారు. పథకాలకు డబ్బులు లేవనే రేవంత్ రెడ్డి అందాల పోటీలను, మెస్సీని తీసుకువచ్చి ఫుట్ బాల్ ఆటలు ఎలా ఆడించాడని ప్రశ్నించారు.

# ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న తెలంగాణ క్రీడా శాఖ

## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ పనిచేస్తోందని, అందులో భాగంగానే క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ జరుగుతోందని మహబూబాబాద్ జిల్లా క్రీడా, యువజన సంక్షేమ అధికారి జ్యోతి తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న అథ్లెట్ క్రీడాకారులకు సోమవారం ప్రత్యేక స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ ఐఏఎస్, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి ఐఎఫ్ఎస్ సహకారంతో క్రీడా సామాగ్రి అందజేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా సీఎం కప్ స్పెషల్ ఆఫీసర్ నందకిషోర్ గోకుల్ మాట్లాడుతూ, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిలు క్రీడల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో మరింత మెరుగ్గా రాణించేందుకు తమ విజ్ఞప్తి మేరకు ప్రత్యేక స్పోర్ట్స్ కిట్లు మంజూరు చేయడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని క్రీడాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జిల్లా యువజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా

**ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకోవాలి**



పరకాల, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకై రూపొందించిన కళాశాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకై రూపొందించిన కళాశాల వాల్ పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి సాధించినదని, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుంది అన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత చదువులు పూర్తి చేసిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో నూతన ప్రభుత్వా డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభించబోతున్నామన్నారు.విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా అన్నారు.

## బీసీ రజక సోదరుల కోసం అండగా నిలుస్తాం

భూపాలపల్లి, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. ముఖ్యంగా ఆ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం, మనసును కలిచివేసే దుర్ఘటన. ఈ అమానుష ఘటనను మా మీద జరిగినట్టుగానే భావిస్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ రజక సోదరుల కోసం అండగా నిలుస్తోంది. దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం మాత్రమే కాదు, ఆ హింసలో అమాయక శిశువు ప్రాణం పోవడం మానవత్వానికే మచ్చ ఇటువంటి ఘటనపై బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి లేనియెడల భూపాలపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో చేస్తాము. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు, వారికి పూర్తి రక్షణ కల్పించే వరకు మా పోరాటం ఆగదు. సమాజంలో ఎవరికైనా కులం పేరుతో అన్యాయం జరిగితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందు నిలబడుతుంది. అమాయకపు రోజులు పోయాయిరా తిరిగి మీ రెడ్డి లను గుడిలోకి రాకుండ తరిమె రోజులు తెస్తాం. ఈటె తో కొడితే పత్తర్ తో కొడతాం బిడ్డ అని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికల ప్రణయ్ రాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కౌటం సురేందర్ జిల్లా కార్యదర్శి మోటాపోతుల సమ్మయ్య జిల్లా నాయకులు ఏదునూరి స్వామి రజక పాల్గొన్నారు.




## రజక, బహుజన సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**దాడి చేసిన సర్పంచ్, అనుచరులపై కేసుకు డిమాండ్**



శాయంపేట, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ఆదివారం శాయంపేట మండలం కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం మరియు బహుజన సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షులు జాలిగాపు అశోక్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని కమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబం ఆడపిల్ల పుట్టిందని ఆనందంతో దేవుడి ఆశీర్వాదం కోసం వెళ్లే క్రమంలో అక్కడే ఉన్న రెడ్డి అగ్రకులానికి చెందిన కాంగ్రెస్ అధికార పార్టీ చెందిన సర్పంచ్ అతని అనుచరులు అడ్డగించి వంద రూపాయల టోకెన్ ఉందా లేదా అని అడగగా మన గుడిలో మనకు టోకెన్ ఎందుకని బాధిత నరేష్ కుటుంబానికి చెందిన చాకలి చంద్రకళ ప్రశ్నించడంతో నాకే ఎదురు మాట్లాడతావా తక్కువ కులం దాన నిన్ను మీ కులాన్ని గుడిలోకి రానివ్వడమే ఎక్కువ పైగా ఉచిత దర్శనం కావాలా అని ఆగ్రహంతో నెట్టి వేయడం జరిగింది. దీంతో బాధతో గుడి క్రిందకు వచ్చి తన కుమారుడైన గణేష్ కి విషయం చెప్పగా, నిర్వహుల దగ్గరకి వెళ్లి అడగగా అతనిని కూడా కొబ్బరికాయలు ఉండే రూమ్ లో బంధించి దాదాపు నాలుగు గంటలు చిత్రహింసలకు గురిచేయడం జరిగింది. గణేష్ తల్లి భార్య చెల్లెలు వెళ్లి మీరు ఏందే మాకు చెప్పేది తీవ్రంగా దాడి చేయడం జరిగింది. గణేష్ భార్య నా రెండు నెలల పాప ఉంది వదిలేయండి అని వేడుకోగా కనికరం చూపకుండా కాళ్లతో తన్నుతుడు దాడిచేయగా ఈ దాడిలో రెండు నెలల పసికందు క్రింద పడిపోగా తల పగిలి చనిపోవడం జరిగింది. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దాడులు అవమానాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఈ దాడి గురైన కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా అక్కడి పోలీస్ అధికారులు ఫిర్యాదు తీసుకోకుండా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కేస్ ఫైల్ చేయకుండా గురి చేశారు. వెంటనే దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మరియు అతని అనుచరులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి బహుజన సంక్షేమ సంఘం దీూా మరియు అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ాాదీూఖీ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్, రజక సంఘం జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగం సుమన్, రజక సంఘం జిల్లా యువ జన నాయకులు కొమ్మరాజు ప్రశాంత్, ఏ బి ఎస్ ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, బి ఎస్ ఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్ కుమార్ మండల అధ్యక్షులు సుధాకర్ డాన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): కారం వెంకటేశ్వర్లు -- రత్తమ్మ దంపతుల కుమారుడు రవి మరియు మౌనికల వివాహ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు ఆశీస్సులు అందించి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ విలువలను పరిరక్షించే వివాహ బంధం సమాజానికి బలమైన ఆధారమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివ సైదులు, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, అప్పారావు, శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆధ్యాత్మిక శాంతికి ప్రతీక

**చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే**



సంగెం, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): సంగెం మండలం గవిచెర్ల గ్రామంలోని శ్రీ గుండ బ్రహ్మయ్య స్వామి దేవస్థానంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. శ్రీ గుండ బ్రహ్మయ్య స్వామి దేవస్థానంలో వివిధ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన జరగడం ఎంతో శుభప్రదం. ఈ మహోత్సవం గ్రామ ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు అందించాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. గ్రామాల అభివృద్ధి భౌతిక వసతులతో పాటు ఆధ్యాత్మిక విలువలతో కూడినప్పుడే సంపూర్ణంగా సాధ్యమవుతుంది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన మాజీ కార్పొరేటర్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ కే.ఎం గౌరీష్ మరియు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు భారీ ఎత్తున ఉండబోతున్నాయని నియోజక వర్గంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరబోతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష

**జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ) పి.శ్రీనివాస రావు**

జనగామ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 1779 మంది దరఖాస్తు చేసుకోగా, మొత్తంగా 1692 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని, 87 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4 పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



జనగామ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): 50 శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములు జిల్లాలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా జనగాం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2.73 కోట్ల బడ్జెట్ కేటాయించగా ఈ పథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లు,ట్రాక్టర్లు, నాగలి,పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయన్నారు. రైతులకు నచ్చిన పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్ష లోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ, లక్ష కన్నా ఎక్కువ విలువ గల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల నాయకులు



కరకగూడెం, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, తాటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చందా శ్యామ్ సోదరుడు చందా ప్రసాద్ ఇటీవల విద్యుత్ షాక్ కారణంగా మృతిచెందిన విషయం బాధాకరం. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వారి దశదిన కర్మలకు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మరియు గ్రామ కమిటీ సభ్యులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మానవతా దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలేబోయిన రామారావు, కృష్ణారావు, చందా నాగేశ్వరరావు, గొగ్గలి కృష్ణ, పూనెం శ్యాం కుమారి, సర్పంచ్ పోలేబోయిన సుజాత, కొమరం వాణి, కొమరం పెంటమ్మ, కొమరం శైలజ, కొమరం కమల తదితరులు పాల్గొన్నారు..

## అంతిమయాత్రలో పాల్గొన్న బారాస పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్

వెంకటాపూర్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): మండలంలోని పాపయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు మాలోత్ లక్ష్మి అకాల మరణం చెందారు. ఈరోజు విషయం తెలుసుకొని మృతురాలి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన అంతిమయాత్రలో పాల్గొన్న వెంకటాపూర్ మండలం బారాస పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గాజుల నాని అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయినప్పుడు కుటుంబమంతా మనోధైర్యంగా ఉండాలని వారికుటుంబానికి వారి పిల్లలకు మనోధైర్యం కల్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని. కోరుకుంటూ వారి కుటుంబానికిప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్ మరియు సైనికులు లాంటి కార్యకర్తలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన రైస్ మిల్ ప్రారంభించిన మంత్రి సీతక్క



వెంకటాపూర్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండలం రామంజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి నూతనంగా నిర్మించిన రైస్ మిల్ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.ఎవారు నూతనంగా ప్రారంభించుకుంటున్న రైస్ మిల్ వ్యాపారంలో రాణించి నాణ్యతమనైన బియ్యాన్ని అందించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు స్ఫూర్తిగా నిలుస్తున్న స్వామి లక్ష్మణ్ లు

### సింగర్ స్వామి, పోలీస్ లక్ష్మణ్ లను సన్మానించిన ముదిరాజులు



చిన్నకోడూర్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ముదిరాజులు అన్ని రంగాలలో విద్యా ఉద్యోగం గానం రచయితలుగా రాజకీయ నాయకులుజి వారి వారి లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిభవంతులు కావాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. చిన్నకోడూరు గ్రామానికి చెందిన ఇట్టబోయిన స్వామి ముదిరాజ్ గుజారి గుజారి అనే జానపద గీతానికి ఐదు మిలియన్ల వ్యూస్ రావడంతో రచయితగా గాయకునిగా అవార్డు రాగా ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దయ్యాల లక్ష్మణ్ పోలీస్ స్పోర్ట్స్ మీట్ బాడీ బిల్డర్ స్టేట్ సెకండ్ రావడంతో అతను కూడా అవార్డు తీసుకున్న సందర్భంగా చిన్నకోడూరు మండల ముదిరాజ్ నాయకులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశంముదిరాజ్, సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ ముదిరాజులు సమాజంలోనే వెనుకబడి ఉన్నారని ఇప్పుడిప్పుడే విద్యావంతులుగా ఎదుగుతూ అనేక రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఆర్థికంగా ఎదగాలంటే విద్య తప్పనిసరని విద్యను నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,, మేడికాయల వెంకటేశం, ఇట్టబోయిన శ్రీనివాస్, దూలం ముత్యం, పెండెల బాలయ్య, యాట రాజేష్, పడిగే లింగం, రాగి నాగరాజు, తుమ్మల తిరుపతి, పుప్పల బాలేష్, రేగుల కిషన్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో టీజీసెట్ పరీక్ష విజయవంతంగా నిర్వహణ



జనగామ జిల్లా, 22 (తీన్మార్ న్యూస్): జనగామ జిల్లా పరిధిలో టీజీసెట్-- 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కన్వీనర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 1779 మంది అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలు కేటాయించగా, అందులో 1692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలను పలకుర్తి (గర్ల్స్), జనగామ (బాయ్స్), జాఫర్ఘడ్ (బాయ్స్), ఘనపూర్ (బాయ్స్) కేంద్రాలలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు పోలీస్ శాఖ సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతి భద్రతల పరిరక్షణ, పరిపాలనా సహకారం సమర్థవంతంగా అందించబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ మరియు సంబంధిత అధికారులకు జిల్లా కన్వీనర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవాదుల ప్రాజెక్టు సందర్శనలో సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదమే ఉండేది కాదని తెలిపారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగిలిన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టులకు, భూసేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఏర్పడింది. అయినా కఠిన పరిస్థితులు అన్నీ అధిగమించి వచ్చే రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రూ.6 వేల కోట్ల అంచనాలతో మొదలుపెట్టిన దేవాదుల ప్రాజెక్టు ఇవాళ రూ.18 వేల కోట్లు అవసరమైన స్థితికి చేరుకున్నది. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. తెలంగాణలోని ప్రతీ ఎకరాకు నీరందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### రాష్ట్రంలో అత్యధికంగా వరి దిగుబడి

తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడినప్పుడు పరిస్థితి బాగానే ఉండింది. నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ నేతల స్వార్థ రాజకీయంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కమీషన్ల కోసం ఒకే ఒక్క ప్రాజెక్టు మీద లక్ష కోట్లు ఖర్చుచేసి మొత్తం రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ గాలికి వదిలేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు గొప్పది అనుకునేలోపే కుప్పకూలింది. కాళేశ్వరం కింద నీరు ఎత్తిపోయనప్పటికీ రాష్ట్రంలోనే అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కృష్ణా జలాల తరలింపుపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో సుదీర్ఘంగా చర్చించాం. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పులను, పాలకులు చేసిన నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాం. కేసీఆర్, హరీష్ రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు. అన్ని మొట్టికాయలు వేసేలా మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

### బీఆర్ఎస్ నేతలకు సవాల్

ఇప్పుడు మళ్లీ సవాల్ చేస్తున్నాను. పదేళ్ల బీఆర్ఎస్



పాలనలో వారేం చేశారో రెండున్నరేళ్లలో మేమేం చేశారో సభలోనే చర్చిద్దాం. ఎవరేం చేశారో నిండు సభలో ప్రజలకు వివరిద్దాం. విమర్శలు, ప్రతి విమర్శలు వద్దు అనుకున్నా ఓకే. పదేళ్ల అనుభవంతో వాళ్లు సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తాం. అంతిమంగా అందరం కలిసి రాష్ట్రానికి మేలు చేసేలా కృషి చేద్దాం. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం. ప్రజలు, తెలంగాణ నీళ్ల విషయంలో అందరం కలిసిగట్టుగా ఉందాం. కృష్ణా జలాల విషయంలో తాము ఏపీకి సహకరిస్తున్నామనేది పచ్చి అబద్ధం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు.

## హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి "సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం"

### ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించనున్న సీఎం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి అరుదైన ఆహ్వానం అందింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ తొలిసారిగా నిర్వహిస్తున్న ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించమని ముఖ్యమంత్రికి లేఖ పంపింది. ఈ కార్యక్రమం మార్చి 27న హార్వర్డ్ స్కూల్ క్యాంపస్‌లో జరగనుంది. భారత్ నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి ఒక్కరే ఈ సింపోజియం ఆహ్వానం అందుకోవడం విశేషం. "ఏఐ అస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ కంప్యూటర్ పవర్ : ఇంపాక్ట్ ఆన్ లివబిలిటీ అండ్ వర్క్‌ఫోర్స్ " అనే ప్యానెల్‌లో పాల్గొని ప్రసంగించమని రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సెషన్‌లో డేటా సెంటర్లు, ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూట్ కారిడార్స్ ప్రభావంపై ప్రధానంగా చర్చ జరగనుంది. ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఏఐ సిటీ అభివృద్ధి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, భూమి, విద్యుత్, నైపుణ్యాలు, నియంత్రణ, పెట్టుబడుల భాగస్వామ్యం వంటి అంశాలపై ముఖ్యమంత్రి ప్రసంగించాలని నిర్వాహకులు ప్రత్యేకంగా కోరారు.

ఇటీవల అమెరికా పర్యటనలో నిర్వాహకులు ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసి సింపోజియంపై చర్చించారు. ప్రభుత్వం, పరిశ్రమ, అకాడమియా రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఏఐ పాలన, జియోపాలిటిక్స్, నాలెడ్జ్ ఎకానమీ, ఎనేబ్లింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలపై చర్చించేందుకు ఈ సింపోజియం నిర్వహిస్తున్నట్లు హార్వర్డ్ అధికారులు వివరించారు.

## పోలీస్ సౌత్ జోన్ టీ20 క్రికెట్లో "తెలంగాణ పోలీస్ జట్టు విజయం"

**లోకనాథ్ నాయక్ విధ్వంసకర సెంచరీ.. 58 బంతుల్లోనే 119 పరుగులు**

**తెలంగాణ భారీ స్కోరు 259/2.. బ్యాటింగ్లో మెరిసిన సీవీ ఆనంద్**

**40 పరుగులతో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి**



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ పోలీస్ జట్టు ఘన విజయం సాధించింది. ఏపీలోని మూలపాడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మైదానంలో ఆదివారం జరిగిన ఉత్కంఠ భరిత మ్యాచ్లో తెలంగాణ పోలీసు జట్టు ఎన్ఎస్జీ జట్టుపై 124 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన తెలంగాణ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 259/2 భారీ స్కోరు సాధించింది. తెలంగాణ పోలీసు జట్టులోని లోకనాథ్ నాయక్ 58 బంతుల్లో 119 పరుగులు చేసి అద్భుత సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్లో తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సి.వి. ఆనంద్, బ్యాటింగ్లో రాణించి 40 పరుగులు సాధించారు. ప్రత్యర్థి జట్టు ముందు భారీ లక్ష్యాన్ని ఉంచడంలో తనదైన పాత్ర పోషించారు. లక్ష్యాన్ని ఛేదించడంలో ఎన్ఎస్జీ జట్టు విఫలమై 18.3 ఓవర్లలో 135 పరుగులకే ఆలౌట్ అయింది. తెలంగాణ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ తో ప్రత్యర్థి జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. అత్యుత్తమ బ్యాటింగ్ ప్రతిభ కనబరచిన లోకనాథ్ నాయక్కు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డును సీవీ ఆనంద్, ఏపీ డీఐజీ స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ అన్బురాజన్ అందచేశారు.

## హైడ్రా భారీ విజయం

**రూ. 70 వేల కోట్ల విలువైన భూమి స్వాధీనం**

**ప్రజా వినియోగానికి ఆక్రమిత భూములు**

**స్వాధీన స్థలాల్లో పార్కులు, విద్యా సంస్థల ఏర్పాటు**




హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ఇప్పటివరకు సుమారు 1,350 ఎకరాల భూమిని కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. స్వాధీనం చేసిన భూముల విలువ రూ. 70 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు. హైడ్రా స్వాధీనం చేసుకున్న భూములను దశలవారీగా ప్రజా వినియోగానికి అందిస్తున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న భూములపై ఉన్న కోర్టు కేసులను చట్టపరంగా ఎదుర్కొని, కోర్టు క్లియరెన్స్ వచ్చిన తరువాతే ప్రజా వినియోగానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. కొండాపూర్ రాజేశ్వరి కాలనీలో కబ్జాదారుల నుంచి కాపాడిన 6 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ విద్యా సంస్థలు, పార్కులు నిర్మించేలా ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ భూములు, పార్కులు, ఓపెన్ స్పేస్ లను ఆక్రమణల నుంచి హైడ్రా కాపాడుతోంది. కొండాపూర్లోని రాజరాజేశ్వరి కాలనీలో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని పార్క్, విద్యా సంస్థల స్థాపనకే వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థలు, పార్క్ ల అభివృద్ధికి కేటాయించిన భూమి ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో సీఎంసీ కమిషనర్ సృజన, విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలిసి పరిశీలించారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌కు "కార్చిచ్చు సెగ"



### అడవిని కాపాడేందుకు శాటిలైట్ నిఘా

### జాతీయ సంపదను రక్షణకు రంగంలోకి అటవీ శాఖ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవి ప్రాంతం ఆసియా ఖండంలో రెండో అతిపెద్ద టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంగా గుర్తింపు పొందింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నల్లమల్ల అడవులను మరింత అభివృద్ధి పరుస్తూ వాటితో పాటు వన్యప్రాణులైన పెద్దపులి, ఇతర జంతువుల సంరక్షణ కోసం అటవీ శాఖ అధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి ఏడాది ఏటీఆర్ అడవి అగ్నికి ఆహుతి అవుతున్న సందర్భాలు ఫిబ్రవరి మొదటి వారం నుంచి మెల్లమెల్లగా ప్రారంభమవుతుంటాయి. అడవి అగ్నికి ఆహుతి కాకుండా అటవీ శాఖ అధికారులు సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. అడవి ప్రాంతాన్ని అమ్రాబాద్, అచ్చంపేట రెండు డివిజన్‌లుగా కొనసాగిస్తున్నారు. జాతీయ సంపదకు ఎక్కడ నష్టం వాటిల్లకుండా అధికారులు నిరంతరం రక్షణ చర్యలు చేపడుతున్నారు. వేసవి కాలం ప్రారంభం నుండి కొత్త వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు ఎవరైనా అడవిలో సంచరించినా వెంటనే గుర్తించి ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**శాటిలైట్ ద్వారా అలర్ట్**

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నతాధికారులు శాటిలైట్ ద్వారా అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలో ఎక్కడ మంటలు చెలరేగినా ప్రత్యేక యాప్ ద్వారా అధికారులకు వెంటనే సమాచారం అందుతుంది. ఆ సమాచారంతో అడవిలో ఎక్కడ మంటలు చెలరేగినా వెంటనే అధికారులు అప్రమత్తమవుతూ కిందిస్థాయి సిబ్బందిని వెంటనే అలర్ట్ చేసి అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

**16 సార్లు, దాదాపు 100 హెక్టార్లకు పైగా**

ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి నుంచి ఇప్పటి వరకు అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలో అచ్చంపేట డివిజన్‌లో నాలుగు సార్లు అడవి కాలగా దాదాపు 30 హెక్టార్లలో అడవి కాలింది. అలాగే అమ్రాబాద్ డివిజన్‌లో దాదాపు 12 సార్లు అడవి కాలిపోగా సుమారు 60 హెక్టార్లకు పైగా అడవి కాలినట్లు అధికారులు అంచనా వేశారు.

**క్విక్ రెస్పాన్స్ స్పెషల్ టీంలు**

శాటిలైట్ ద్వారా అడవి కాలుతున్నట్లు సమాచారం అందగానే అమ్రాబాద్ డివిజన్‌లో ఏడు క్విక్ రెస్పాన్స్ స్పెషల్ మానిటరింగ్ బృందాలు, అచ్చంపేట డివిజన్‌లో నాలుగు బృందాలు నిత్యం రౌండ్ ది క్లాక్ మాదిరిగా పనిచేస్తున్నాయి. ప్రతి బృందంలో ఐదు మంది సభ్యులు ఉండి, ఏ ప్రదేశంలో అడవి కాలుతుందో ఆ ప్రదేశానికి వెంటనే వారి దగ్గర ఉన్న ఎయిర్ గన్స్, ఇతర సామాగ్రితో చేరుకుని కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

**అడవిలో కొత్త గడ్డి కోసం**

అటవీ సమీప గ్రామాల వారు, అలాగే కొత్త వ్యక్తులు పశుగ్రాసం, ఇప్పపువ్వు కోసం గడ్డిని కాల్చడం వల్ల పశు గ్రాసం రావడంతో పాటు వేసవిలో ఇప్పపువ్వు సేకరణ సులభమవుతుందనే కారణంతోనే అడవిని కాల్చే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే శ్రీశైలం జాతీయ మార్గం గుండా వెళ్తున్న ప్రయాణికులు కూడా బీడీ, సిగరెట్ కాల్చడం వల్ల చిన్న నిప్పురవ్వ పడ్డా అడవి కాలే ప్రమాదం ఉంది. అడవిలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులు, అలాగే అగ్గిపెట్టె కలిగి ఎవరైనా అడవికి వెళ్లకూడదని అటవీ సమీప గ్రామాల రైతులకు, ప్రజలకు ముందస్తు సూచనలు చేస్తున్నారు. అడవిలో ఎవరైనా అగ్గిపెట్టె, బీడీ, సిగరెట్ కలిగి ఉంటే అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడటం లేదు.

**ఏఏ పరికరాలు**

అనుకోకుండా అడవిలో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నప్పుడు మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రత్యేకంగా రూపొందించిన ఎయిర్ గన్స్, టార్చ్ లైట్, కత్తి, వాటర్, ఫస్ట్ ఎయిడ్ కిట్ తదితర వస్తువులను ప్రత్యేక బృందాలకు ఏర్పాటు చేశారు.

**జాతీయ సంపదకు నష్టం చేయరాదు**


అడవులు మానవ మనుగడకు చాలా ముఖ్య భూమిక పోషిస్తాయి. కావున అడవులను ప్రతి ఒక్కరం సంరక్షించుకోవడానికి ప్రాధాన్యత చూపాలి గాని వినాశనానికి ఏ ఒక్కరూ కారణం కాకూడదు. అడవులు అగ్నికి ఆహుతి కావడం వల్ల పర్యావరణ సమతుల్యత కోసం అవసరమైన వివిధ జాతుల వృక్షాలు, ఇతర జీవులు, వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం ఉంటుంది. దానితో పాటు భూమిపై అనేక సూక్ష్మజీవులు కూడా మృతి చెందడంతో వాతావరణ సమతుల్యత లోపిస్తుంది. కావున అందరం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

**ఎఫ్‌డీఓల వివరణ**

నల్లమలలోని అమ్రాబాద్, అచ్చంపేట డివిజన్ పరిధిలో అడవులు అగ్నికి ఆహుతి కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో దిశ ఫోన్ ద్వారా రామ్మూర్తి, చంద్రశేఖర్‌లను వివరణ కోరగా వారు మాట్లాడుతూ ఇప్పటికే 16 సార్లు అడవి కాలినట్టు శాటిలైట్ ద్వారా గుర్తించి వెంటనే అప్రమత్తమై పూర్తిస్థాయి నష్టం వాటిల్లకుండా మంటలను అదుపులోకి తీసుకొచ్చామన్నారు. మొత్తం 13 ప్రత్యేక బృందాల ద్వారా నివారణ చర్యలకు సిబ్బందిని అప్రమత్తం చేసి ఉంచామని, అటవీ సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా శ్రీశైలం వెళ్లే యాత్రికులు మార్గమధ్యంలో ఎక్కడ మంటలు పెట్టకూడదని, చుట్ట, బీడీ, సిగరెట్ కాల్చి వేయరాదని, అగ్గిపెట్టె కలిగి ఉండరాదని హెచ్చరించారు. అందరూ సహకరిస్తేనే అడవిని, వన్యప్రాణులను, పర్యావరణ సమతుల్యతను మరింతగా కాపాడుకోవడం సాధ్యమని అన్నారు.

# గ్లోబల్ ఈవెంట్‌లో నగ్న రాజకీయాలా..?

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్□లో యూత్ కాంగ్రెస్ నాయకులు అర్ధనగ్నంగా నిరసన చేయడంపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మీరట్□లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ గ్లోబల్ ఈవెంట్□ను కాంగ్రెస్ నీచ రాజకీయాలకు వాడుకుందని మండిపడ్డారు. ప్రపంచ వేదికను కాంగ్రెస్ పార్టీ మురికి, నగ్న రాజకీయాల వేదికగా మార్చిందని నిప్పులు చెరిగారు. అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన గ్లోబల్ ఈవెంట్లో కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసన చేయడం దేశానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. కాంగ్రెస్ నేతలు నగ్నంగా ఉన్నారని దేశ ప్రజలకు ఇప్పటికే తెలుసని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు సొంత దేశాన్ని కించపరచడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఈ సంఘటనపై కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేయడానికి బదులుగా భారతదేశాన్ని అవమానించిన వారిని ప్రశంసిస్తున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి మిత్రపక్షాలు కాంగ్రెస్ తీరుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాయన్నారు. ఇండియా కూటమిలోని టీఎంసీ, డీఎంకే, సమాజ్ వాదీ, నేషనల్ కాన్ఫరెన్స్ వంటి పార్టీలు ఈ నిరసనకు దూరంగా ఉన్నాయని తెలిపారు. పార్లమెంటును నిరంతరం అడ్డుకుంటూ కాంగ్రెస్ పార్టీ దేశంలో గందరగోళం సృష్టిస్తోందని నిప్పులు చెరిగారు. తనను, తన కుటుంబాన్ని కూడా కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు.






# మీరట్ మెట్రోను ప్రారంభించిన ప్రధాని మోడీ

**దేశంలోనే వేగవంతమైన రవాణా వ్యవస్థకు శ్రీకారం**

**గంటకు 120 కి.మీ. వేగం..**

**ఢిల్లీ - మీరట్ మధ్య 55 నిమిషాల్లోనే ప్రయాణం**



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మీరట్ మెట్రోను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్-ఎస్పీ పాలనలో అన్నీ స్కాములే అని విమర్శించారు. యోగి పాలనలోనే యూపీ అభివృద్ధి సాధ్యమన్నారు. ఇక, 120 కి.మీ. వేగంతో నడిచే మీరట్ మెట్రో దేశంలోనే అత్యంత వేగవంతమైన వ్యవస్థగా అవతరించింది. ఈ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ఢిల్లీ, మీరట్ మధ్య ప్రయాణ సమయాన్ని దాదాపు 55 నిమిషాలకు తగ్గిస్తుందని భావిస్తున్నారు. శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ మెట్రోతో పాటు నమో భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఢిల్లీలోని సారాయ్ కలే ఖాన్ నుంచి యూపీలోని మోదీపురం వరకు మొత్తం 82.15 కి.మీ. పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్- మీరట్ నమో భారత్ కారిడార్ దేశంలోనే తొలి రీజినల్ ర్యాపిడ్ రవాణా వ్యవస్థ. అన్ని స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్ స్క్రీన్ డోర్స్ ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో మహిళలు, సీనియర్ సిటిజన్లకు రిజర్వు చేసిన సీటింగ్ ఉంటుంది. వీల్‌చైర్లు, మెడికల్ స్ట్రెచర్‌లకు స్థలం, విశాలమైన లిఫ్ట్‌ల ప్రతి స్టేషన్‌లోనూ ఉన్నాయి. పూర్తిగా ఈ కారిడార్ అందుబాటులోకి వచ్చిన తర్వాత దేశ రాజధాని ఢిల్లీ- మీరట్ మధ్య ప్రయాణానికి 55 నిమిషాలు పడుతుందని అంచనా వేశారు.

# పరీక్షా కాలం.. సమయమే కీలకం..



ఇది పరీక్షల సమయం. ఈనెల రోజులు విద్యార్థులకు చాలా కీలకం. సెల్‌ఫోన్, టీవీ, ఆటలకు దూరంగా ఉంటేనే మంచి మార్కులు సాధించొచ్చు. వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా, వీటికి హాజరయ్యే విద్యార్థులకు ఈ సమయం చాలా ప్రధానం. ఈనెల రోజులపాటు కష్టపడి చదివితే మంచి మార్కులు, గ్రేడింగ్ సాధించొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. చదువుకు ఆటంకం కలుగకుండా విద్యార్థులు సినిమాలు, టీవీలు, ఫోన్లు, కంప్యూటర్లకు దూరంగా ఉంటూ పోషకాహారం తీసుకుంటే మంచి ఫలితాలు రావడం ఖాయం.

## వీటికి దూరంగా ఉంటే మంచిది..

పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు వారి మిత్రులతో కలిసి సినిమాలు చూడకపోవడం, తరగతి గదుల్లో సినిమాల విషయాలు చర్చించకపోవడం మంచిది. ప్రతి ఇంట్లో రెండు, మూడు స్మార్ట్ ఫోన్లు ఉంటున్నాయి. వీటికి విద్యార్థులు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి. సెల్‌ఫోన్లు వాడడంతో కంటి చూపుపై తీవ్ర ప్రభావం పడుతుంది. చదువుపై ఏకాగ్రత పోయి చదువుకున్న అంశాలు కూడా మర్చిపోతారు. పిల్లలు టీవీ ప్రసారాలు చూస్తే పుస్తకాలకు దూరమవుతారు. దీంతో ఇండ్లలో టేబుల్ టీవీ కనెక్షన్‌ను దూరం పెట్టడం మంచిది. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు చదువుకొనే సమయంలో టీవీలు పెట్టకూడదు.

ఇంట్లో కంప్యూటర్ ఉంటే విద్యార్థులు దానిపై ఆడడానికి మొగ్గు చూపుతారు. తల్లిదండ్రులకు తెలియకుండానే ఇంటర్ నెట్, ట్విట్టర్, ఫేస్‌బుక్ వినియోగిస్తుంటారు. వీటి మోజులో పుస్తకాలకు దూరమవుతారు. పనికిరాని అంశాల కన్నా పుస్తకాలు చదివేందుకు సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని సైకాలజిస్టులు చెబుతున్నారు. ఇక.. ప్రస్తుతం ఎవరు చూసిన క్రికెట్ ఆటవైపే మొగ్గుచూపుతున్నారు. దీనికితోడు ప్రస్తుతం పలు సిరీస్‌లు జరుగుతుండ గా, విద్యార్థులు వాటిపై దృష్టి కేంద్రీకరించకుండా చూడాలి.

ఫిబ్రవరి-మార్చి నెలల్లో సాధారణంగా పెండ్లిళ్లు, ఫంక్షన్‌లు ఎక్కువగా ఉంటాయి. పరీక్ష రాసే విద్యార్థులు వీటికి వెళ్లకూడదు. వీటన్నింటిని త్యజించి ఉపాధ్యాయులు సూచించిన ప్ర తి అంశాన్ని క్షుణ్ణంగా చదవాలి. ఆయా జవాబులపై పట్టు సా ధించాలి. కొన్ని చిట్కాలు తప్పనిసరిగా పాటించి ప్రణాళికతో చదువును క్రమం తప్పకుండా అభ్యసనం, క్రమశిక్షణతో కూడి న ప్రిపరేషన్ చేయాలి. రోజుకో సబ్జెక్టుపై టైం టేబుల్ వేసుకొని సిద్ధమైతే మంచిదని ఆయా సబ్జెక్టుల నిపుణులు సూచిస్తున్నారు.

## విద్యార్థులు చేయాల్సినవి..

- మొదటి వార్షిక పరీక్షలుఅంటే భయపడొద్దు. అవి సాధారణ పరీక్షల్లాగానే చూడాలి.
- విద్యార్థులు రోజు ప్రణాళిక ప్రకారం చదవాలి
- ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవాలి
- పరీక్షల సమయంలో ఆహారపు అలవాట్లతోనూ జాగ్రత్త పాటించాలి
- ఏ సబ్జెక్టులో ఎన్ని మార్కులు వస్తాయో ముందుగానే అంచనాకు రావాలి
- రాత్రి పది గంటల్లోపే చదువుకోవాలి
- ఇష్టంగా చదివి జవాబులు అందంగా రాయాలి
- ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి
- రోజు యోగా చేయాలి
- హైండ్ రైటింగ్ ప్రాక్టీస్ చేయాలి
- అక్షర దోషాలు లేకుండా చూసుకోవాలి

## పరీక్షలంటే భయపడొద్దు..

సిలబస్ పూర్తి కావడంతో పునశ్చరణ తరగతులు విద్యార్థులకు చాలా అవశ్యం. కొంత మంది విద్యార్థులు పరీక్షలకు ముందు బాగా చదువుతారు. హాల్‌లోకి వెళ్లగానే చదివింది మరిచిపోతుంటారు. ఇందుకు పరీక్షలంటే భయపడడమే కారణం. మొదటి పరీక్ష రాసినప్పుడే ఏది మరిచిపోయాం? ఎందుకు మర్చిపోయాం? అన్న విషయాన్ని గ్రహించాలి. విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దు. వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి అధ్యాపకులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

## తెలికపాటి ఆహారం తీసుకోవాలి..

విద్యార్థులు తెలికపాటి ఆహారాన్ని తీసుకోవాలి. పరీక్షల సమయంలో ఆహారపు అలవాట్లలోనూ జాగ్రత్తలు పాటించాలి. ఇష్టం వచ్చిన ఆహారం తింటే ఆరోగ్య సంబంధమైన సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి. ఆకు కూరలు, పాలు, చేపలు తినాలి. నూనె పదార్థాలకు దూరంగా ఉండాలి. నిద్రలేకుంటే మానసిక ప్రశాంతత దెబ్బతినే ప్రమాదం ఉంది. రాత్రి 10 గంటల్లోపే విద్యార్థులు చదువుకోవాలి. మానసిక ప్రశాంతత కోసం యోగా చేయాలి.



# టాప్ 500 బిట్‌శాట్ ర్యాంకర్లకు ట్యూషన్ ఫీజు మాఫీ

## బిట్స్ పిలానీ చరిత్రాత్మక నిర్ణయం

ప్రతిభకు ఆర్థిక అడ్డంకులు ఉండకూడదనే సంకల్పంతో బిట్స్ పిలానీ కీలక నిర్ణయం తీసుకుంది. 2026- 27 విద్యా సంవత్సరం నుంచి బిట్‌శాట్‌లో టాప్ 500 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పూర్తి ట్యూషన్ ఫీజును మాఫీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.20 లక్షల వరకు ఉన్న అర్హులైన విద్యార్థులకు నాలుగేళ్లపాటు పూర్తి ట్యూషన్ ఫీజును సంస్థ భరిస్తుంది. అయితే, సంబంధిత క్యాంప్‌సలో కనీసం 7.5 సీజీపీఏ కొనసాగించడం తప్పనిసరి. అడ్మిషన్ ఆఫర్‌లోనే ఇది హామీగా ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది. దీంతో ప్రతిభావంతులు ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా బిట్స్‌ను ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుంది.

# గరిష్ఠం 1.83 లక్షలు.. కనిష్ఠం 45 వేలు

## 70 ఇంజనీరింగ్ కాలేజీల్లో పాత ఫీజులే..19 కాలేజీల్లో తగ్గింపు

ఇంజనీరింగ్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులపై కసరత్తు పూర్తయిన నేపథ్యంలో 2025-2028 విద్యాసంవత్సర ఫీజులపై తెలంగాణ ఫీ రెగ్యులేటరీ కమిటీ తన ప్రతిపాదనను హైకోర్టుకు సమర్పించింది. న్యాయస్థానం అనుమతించాక కొత్త ఫీజులను ప్రభుత్వం ఖరారు చేయనుంది. 2022లో ఫీజులను సవరించినప్పుడు గండిపేటలోని సీబీఐటీ వార్షిక ఫీజు రూ.1.65లక్షలుగా ఉంది. ఇప్పుడు ఫీజును రూ.18వేలు పెంచడంతో రూ.1.83 లక్షలకు చేరింది. ఇప్పుడు రాష్ట్రంలో అత్యధిక ఫీజు ఇదే. ఇందులో నాలుగేళ్ల బీటెక్ పూర్తి చేయాలంటే ట్యూషన్ ఫీజుల రూపంలో రూ.7.32 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లోని వాసవి కాలేజీలో ఫీజు గతంలో రూ.1.40 లక్షలుండగా.. రూ.35 వేలు పెంచడంతో రూ.1.75లక్షలకు చేరింది. బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు కాలేజీ ఫీజు గతంలో రూ.1.30 లక్షలుండగా రూ.30,500 పెంచడంతో రూ.1,60,500కు చేరింది. షేక్‌పేటలోని జి.నారాయణమ్మ మహిళా కాలేజీ ఫీజు గతంలో రూ.లక్ష ఉండగా.. దీనిని ఏకంగా రూ.62వేలు పెంచడంతో ఇక్కడ వార్షిక ఫీజు రూ.1.62లక్షలకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 160 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలుండగా.. కొత్త ప్రతిపాదనల్లో ఏడు కాలేజీల్లో ఫీజు 1.50 లక్షలకుపైగా ఉంది. 28 కాలేజీల్లో రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల మధ్య ఉంది. 40 కాలేజీల్లో రూ.75వేలు-రూ.లక్ష మధ్య, 64 కాలేజీల్లో రూ.50 వేలు - రూ.లక్ష మధ్య ఉంది. 21 కాలేజీల్లో మాత్రం ఫీజు రూ.50వేల లోపు ఉంది. కొత్త ప్రతిపాదనల్లో కనిష్ఠ ఫీజు రూ.45 వేలుగా ఉంది. ఇది గతంలో రూ.35 వేలు ఉండేది. 70 ఇంజనీరింగ్ కాలేజీల్లో పాత ఫీజులు కొనసాగిస్తూ.. 19 కాలేజీలలో మాత్రం తగ్గిస్తూ టీఎఫ్ఆర్‌సీ ప్రతిపాదన చేసింది.

# సెట్ ఎగ్జామ్స్‌పై అవగాహనకు హెల్ప్‌లైన్



ఎప్‌సెట్, పీజీఈసెట్, ఈసెట్ వంటి ప్రైవేట్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు సెట్ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోవడానికి కావాల్సిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జేఎన్‌టీయూలోని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నిర్ణయించింది. అందుకోసం ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇలాంటి ప్రవేశ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి? పరీక్షలకు ఏ విధంగా దరఖాస్తులు చేసుకోవాలి? కౌన్సెలింగ్‌కు ఎలా హాజరు కావాలి, ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఫోరం ఆధ్వర్యంలో హెల్స్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని ఫోరం నాయకులు తెలిపారు.

# పాలు తాగితే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయా..?

పాలు మనిషి ఆహారంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ఎముకలు, కండరాలకు మద్దతు ఇచ్చే పోషకాలు పాలల్లో అనేకం ఉంటాయి. పాలను తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పవచ్చు. అయితే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్నవారికి పాలు తీసుకోవాలా వద్దా అనే సందేహం కలుగుతుంది. ఒక గ్లాస్ పాలు కూడా వారికి గందరగోళాన్ని కలిగిస్తాయని చెప్పవచ్చు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వారు పాలను తీసుకోవాలా.. వద్దా.. లేదా మితంగా తీసుకోవాలా.. ఒకవేళ పాలను తీసుకుంటే ఎంత మోతాదులో , ఎటువంటి పాలను తీసుకోవాలి.. వంటి అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె సమస్యలకు కారణమవుతాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితం అవుతుంది.

కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి పాల ఎంపిక..

పాలు జంతు సంబంధిత ఆహారం కాబట్టి ఇందులో కొలెస్ట్రాల్ స్థాయిలను ప్రభావితం చేసే కొవ్వులు ఉంటాయి. అయితే అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడే వారు పాలను పూర్తిగా మానేయడం సరి కాదని వైద్యులు చెబుతున్నారు. శరీర ఆరోగ్యాన్ని బట్టి అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి పాలను ఎంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనుల్లో ఫలకాలు ఏర్పడేలా చేస్తాయి. ఈ పరిస్థితిని అథెరోస్క్లెరోసిస్ అంటారు. చెడు కొలెస్ట్రాల్ రక్తనాళాలను ఇరుకుగా చేసి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో 200 mg/dl కంటే తక్కువ కొలెస్ట్రాల్ ఉండడం వల్ల రక్తప్రవాహం



సజావుగా సాగుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. పాలల్లో ఉండే కొవ్వు పదార్థాన్ని బట్టి కొలెస్ట్రాల్ స్థాయిలపై ప్రభావం పడుతుంది. సంతృప్త కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. తక్కువ కొవ్వు, మొక్కల ఆధారిత పాలు సాధారణంగా సురక్షితమైనవని వైద్యులు చెబుతున్నారు.

## పాలను పూర్తిగా మానేయాల్సిన పనిలేదు..

అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు పాలను పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదని సరైన పాలను ఎంపిక చేసుకుంటే సరిపోతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఆవు పాలను తీసుకోవడం మంచిది. వీటిని పరిమితంగా తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వెన్న తీసిన పాలను తీసుకోవడం ద్వారా కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. గేదె పాలు 8 నుండి 10 శాతం కొవ్వును కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా పెరుగతాయి. కనుక అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఈ పాలను తీసుకోకపోవడమే మంచిది. ఇక మేక పాలు ఆవు పాల కంటే కొద్దిగా కొవ్వును ఎక్కువగా కలిగి ఉంటాయి. కనుక వీటిని కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మితంగా తీసుకోవడం మంచిది.

## వృక్ష సంబంధ పాలు అయితే..

అంతేకాకుండా కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు మొక్క ఆధారిత పాలను తీసుకోవడం సరైన ఎంపిక అని వైద్యులు చెబుతున్నారు. బాదం పాలల్లో మంచి కొలెస్ట్రాల్ కు మద్దతు ఇచ్చే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు ఉంటాయి. సోయా పాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ శోషణ తగ్గుతుంది. ఓట్స్ పాలల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు వారి కొలెస్ట్రాల్ స్థాయిలను బట్టి సరైన పాలను ఎంచుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు మొక్కల ఆధారిత పాలను ఎంచుకోవడం మంచిదని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు.

# వరుస విజయాలకు దక్షిణాఫ్రికా బ్రేక్

## 111 పరుగులకు ఆలౌట్
## యాన్సెన్, మహారాజ్ విజృంభణ
## సూపర్-8లో సఫారీల ప్రతీకారం







అహ్మదాబాద్ : ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ వరుస విజయాలకు దక్షిణాఫ్రికా బ్రేక్ వేసింది. సూపర్-8లో భాగంగా ఆదివారం జరిగిన తమ తొలి పోరులో టీమ్ఇండియా 76 పరుగుల తేడాతో సఫారీల చేతిలో ఘోరంగా ఓటమిపాలైంది. గ్రూపు దశలో అపజయమెరుగని సూర్యకుమార్‌యాదవ్ నేతృత్వంలోని టీమ్ఇండియా.. కీలకమైన సూపర్-8లో తేలిపోయింది. దీంతో పొట్టి ఫార్మాట్‌లో వరుసగా 12 విజయాలకు ఫుల్‌స్టాప్ పడగా, గత ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన ఓటమికి దక్షిణాఫ్రికా దీటైన ప్రతీకారం తీర్చుకుంది. సఫారీలు నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యఛేదనలో టీమ్ఇండియా 18.5 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. యాన్సెన్(4/22), కేశవ్ మహారాజ్(3/24), కార్బిన్ బాశ్(2/12) విజృంభణతో టీమ్ఇండియా బ్యాటింగ్ కుదేలైంది. దూబే(42) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోంది. హ్యాట్రిక్ డక్‌లతో పేలవ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ అభిషేక్‌శర్మ(15) ఎట్టకేలకు మెగాటోర్నీలో పరుగుల ఖాతా తెరువగా, ఈసారి ఇషాన్ కిషన్(0) తన వంతు అంటూ సున్నా చుట్టాడు. తిలక్‌వర్మ(1) మరోమారు విఫలం కాగా, మిడిలార్డర్‌లో సూర్యకుమార్(18), సుందర్(11), హార్దిక్(18), రింకూ(0) ఘోరంగా విఫలమయ్యారు. పిచ్ పరిస్థితులకు తగ్గట్లు సఫారీ బౌలర్లు స్లో బాల్స్‌తో టీమ్ఇండియా వికెట్ల వేట కొనసాగించారు. ముఖ్యంగా యాన్సెన్, ఎంగ్డీ భారత బ్యాటర్లకు కళ్లెం వేయగా, మహారాజ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి భారత గెలుపు ఆశలపై నీళ్లు చల్లాడు. అంతకుముందు మిల్లర్(35 బంతుల్లో 63, 7ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు బ్రెవిస్(45), స్టబ్స్(44) రాణించడంతో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 187/7 స్కోరు చేసింది. బుమ్రా(3/15), అర్ష్‌దీప్(2/28) ఆకట్టుకున్నారు. మిల్లర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

### బుమ్రా ధమాకా

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికాను టీమ్ఇండియా స్పీడ్‌స్టర్ బుమ్రా బెంబేలెత్తించాడు. ఓ ఫోర్‌తో దూకుడు మీదే కనిపించిన సఫారీ ఓపెనర్ క్వింటన్ డికాక్(6) బుమ్రా రెండో ఓవర్‌లో క్రాస్ బ్యాట్ షాట్ ఆడబోయి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత తన వంతు అంటూ అర్ష్‌దీప్‌సింగ్ చేరిపోయాడు. మరుసటి ఓవర్‌లోనే కెప్టెన్ మార్క్రమ్(ర4)ను ఊరించే బంతితో బోల్తా కొట్టించాడు. మిడాఫ్‌లో షాట్ కోసం ప్రయత్నించిన మార్క్రమ్ హార్దిక్ పాండ్యా చేతికి లడ్డులా చిక్కాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే భారీ సిక్స్‌తో ఊపుమీద కనిపించిన రికల్టన్(7) ఉసూరుమనిపించాడు. బుమ్రా స్లో బంతిని ఆడబోయిన రికల్టన్..దూబే క్యాచ్ ఇచ్చి వెనుదిరుగడంతో దక్షిణాఫ్రికా నాలుగు ఓవర్లు ముగిసే సరికి 3 వికెట్లు కోల్పోయి 20 పరుగులకు పరిమితమైంది. టాపార్డర్ ఘోరంగా విఫలం కాగా, ఇన్నింగ్స్‌ను సీనియర్ బ్యాటర్ మిల్లర్, బ్రెవిస్ చక్కదిద్దారు. బౌలింగ్ మార్పుగా వచ్చిన వరుణ్‌తో పాటు అర్ష్‌దీప్‌ను లక్ష్యంగా చేసుకుంటూ మిల్లర్ వరుస బౌండరీలతో జోరు కనబరిచాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి దక్షిణాఫ్రికా 41 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది.

### మిల్లర్, బ్రెవిస్ రాణించగా

సహచరులు విఫలమైన చోట మిల్లర్, బ్రెవిస్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. మిల్లర్ మంచి పరిణతి కనబర్చగా, బ్రెవిస్ దూకుడు మీద కనిపించాడు. మరోమారు బౌలింగ్‌కు వచ్చిన వరుణ్‌ను ఈసారి మిల్లర్, బ్రెవిస్ గట్టిగా అరుసుకున్నారు. మిల్లర్ సిక్స్ కొడితే తానేం తక్కువ కాదన్నట్లు బ్రెవిస్ ఓ ఫోర్, సిక్స్ కొట్టడంతో 9వ ఓవర్‌లో 17 పరుగులు వచ్చి చేరాయి. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ సూర్యఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. పసలేని దూబే బౌలింగ్‌లో బ్రెవిస్ కండ్లు చెదిరే రీతిలో ఫోర్, సిక్స్ కొట్టడంతో దక్షిణాఫ్రికా 100 పరుగుల మార్క్ అందుకుంది. వీరిద్దరు రన్‌రేట్ 9కి ఏమాత్రం తగ్గకుండా పరుగులు కొల్లగొట్టారు. దూబే 13వ ఓవర్‌లో అప్పటికే సిక్స్ కొట్టిన బ్రెవిస్ మరో షాట్ ఆడే క్రమంలో డీప్ మిడ్‌వికెట్‌లో అభిషేక్ చేతికి చిక్కడంతో నాలుగో వికెట్‌కు 97 పరుగుల విలువైన భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఈ క్రమంలో సిక్స్‌తో అర్ధసెంచరీ మార్క్ అందుకున్న మిల్లర్‌కు స్టబ్స్ చక్కని సహకారం అందించాడు. వరుణ్ 16వ ఓవర్‌లో షాట్ ఆడే ప్రయత్నంలో మిల్లర్ ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత యాన్సెన్(2),బాశ్(5) వెంటవెంటనే ఔటైనా..స్టబ్స్ ఆఖర్లో సిక్స్‌లతో సఫారీలు భారీ స్కోరు అందుకున్నారు.

1 ఐసీసీ మెగాటోర్నీల్లో గత 18 మ్యాచ్‌ల్లో భారత్‌కు ఇది తొలి ఓటమి. చివరిసారి అహ్మదాబాద్‌లో జరిగిన 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆసీస్ చేతిలో ఓడింది.

సంక్షిప్త స్కోర్లు:

దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 187/7(మిల్లర్ 63, బ్రెవిస్ 45, బుమ్రా 3/15, అర్ష్‌దీప్ 2/28),

భారత్: 18.5 ఓవర్లలో 111 ఆలౌట్ (దూబే 42, పాండ్యా 18, యాన్సెన్ 4/22, మహారాజ్ 3/24)

# ఇంగ్లండ్ సూపర్ షో..

## శ్రీలంకపై ఘన విజయం .. జాక్స్, ఆర్చర్ విజృంభణ




పల్లెకెలె : టీ20 ప్రపంచకప్ ప్రస్థానంలో శ్రీలంకపై ఇంగ్లండ్ సంపూర్ణ ఆధిపత్యం కొనసాగుతున్నది. మెగాటోర్నీలో తమ విజయాల రికార్డును 6-1కి పెంచుకుంటూ ఇంగ్లండ్ టీమ్ సెమీస్ దిశగా అడుగులు వేస్తున్నది. ఆదివారం సూపర్-8 తొలి పోరులో ఇంగ్లండ్ 51 పరుగుల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్యఛేదనలో లంక 16.4 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. విల్‌జాక్స్(3/22), రషీద్(2/13), ఆర్చర్(2/20) ధాటికి లంక బ్యాటర్లు ఘోరంగా కుదేలయ్యారు. పిచ్ పరిస్థితులను తమ అనుకూలంగా మలుచుకుంటూ ఇంగ్లండ్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టారు. స్వల్ప ఛేదనలో లంక బ్యాటర్ల ఘోరంగా తడబడ్డారు. సూపర్ ఫామ్‌మీదున్న ఫతుమ్ నిస్సనక(9)ను ఔట్ చేసి ఆర్చర్ ఆదిలోనే లంకను కోలుకోలేని దెబ్బకొట్టాడు. ఇదే దూకుడులో జాక్స్‌ను ప్రవేశపెట్టిన కెప్టెన్ బ్రూక్ మెరుగైన ఫలితం రాబట్టాడు.

ఒకే ఓవర్‌లో పవన్ రత్ననాయకె(0), కమిల్ మిశారె(6)ను ఔట్ చేసి జాక్స్..ఇంగ్లండ్‌కు డబుల్ ధమాకా అందించాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి లంక 34 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. దశున్ శనక(30) కెప్టెన్ ఇన్నింగ్స్ జట్టును గెలుపు తీరాలకు చేర్చలేకపోయింది. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు ఔట్ కావడంతో శనక ఒంటరిపోరాటం లంక లాభం చేకూర్చలేదు. అంతకుముందు ఓపెనర్ ఫిల్ సాల్ట్(40 బంతుల్లో 62, 6ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 146/9 స్కోరు చేసింది. ఫామ్‌లేమితో సతమతమవుతున్న సాల్ట్ ఈ మ్యాచ్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిచాడు. దునిత్ వెల్లలాగె(3/26), తీక్షణ(2/21), మదుశనక(2/25) ధాటికి ఇంగ్లండ్ మిడిలార్డర్ ఘోరంగా తడబడింది. బట్లర్(7), బెతెల్(3), బాంటన్(6), బ్రూక్(14), కరన్(11) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. జాక్స్(21) ఒక్కడే అంతోఇంతో బ్యాటు ఝులిపించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన జాక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

# ఆసియాకప్ విజేత యువభారత్..

## ఫైనల్లో బంగ్లాపై ఘన విజయం

బ్యాంకాక్ : ఏసీసీ మహిళల ఆసియాకప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో యువ భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో రాధాయాదవ్ నేతృత్వంలోని టీమ్ఇండియా 46 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత తేజల్ హసన్‌బీస్(51 నాటౌట్) అజేయ అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ రాధాయాదవ్(36) రాణించడంతో భారత్ 20 ఓవర్లలో 134/7 స్కోరు చేసింది. బంగ్లా బౌలింగ్ ధాటికి ఒక దశలో 44 పరుగులకే నందిని కశ్యప్(8), దినేశ్ వృందా(19), మిన్నుమణి(0), అనుశ్కశర్మ(8) వికెట్లు కోల్పోయిన జట్టును తేజల్ ఆదుకుంది. రాధాయాదవ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పడేసింది. వీరిద్దరు బంగ్లా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ సాధికారిక ఇన్నింగ్స్ ఆడారు. ఐదో వికెట్‌కు 69 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఫహిమా ఖాతూన్(4/25) నాలుగు వికెట్లు పడగొట్టింది. స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన బంగ్లా 19.1 ఓవర్లలో 88 పరుగులకు కుప్పకూలింది. ప్రేమ రావత్(3/12), తనూజ కన్వర్(2/11), సోనియా(2/21) బంగ్లా పతనంలో కీలకమయ్యారు. కెప్టెన్ షమీమా సుల్తానా(20) టాప్ స్కోరర్‌గా నిలువగా, మిగతావారు స్వల్ప స్కోర్లకు పరిమితమయ్యారు. తేజల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.






# కుమారుడికి ప్రేమతో.. రూ.4 కోట్ల కారు గిఫ్ట్

ముంబై: నాలుగేళ్ల తన కుమారుడికి భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అతి ఖరీదైన బహుమతిని అందించాడు. ప్రస్తుతం తల్లి నటాషా స్టాంకోవిచ్‌వద్దే ఉంటున్న ఐదేళ్ల అగస్త్యకు ల్యాండ్‌రోవర్ డిఫెండర్ కారును గిఫ్ట్‌గా ఇవ్వడం వైరల్‌గా మారింది. లగ్జరీ విభాగానికి చెందిన ఈ కారు ధర ఏకంగా రూ. 4 కోట్లు ఉంటుందట. స్థానిక షోరూమ్‌లో తల్లీ కొడుకు కలిసి కారు తాళాలు అందుకున్న ఫొటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రెండేళ్ల క్రితం హార్దిక్ దంపతులు విడిపోగా.. అగస్త్య పెంపకంలో మాత్రం ఇద్దరూ రాజీ పడడం లేదు. ప్రస్తుతం కొత్త ప్రేయసి మహికా శర్మతో పాండ్యా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న విషయం తెలిసిందే.

# భారత్ ఓటమి

హోబర్ట్ : ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత హాకీ జట్టు వరుస ఓటముల ప్రస్థానం కొనసాగుతున్నది. ఆదివారం ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో ఆస్ట్రేలియా 5-4తో(పెనాల్టీ షూటౌట్) భారత్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్ల స్కోర్లు 2-2తో సమయ్యాయి. గత మ్యాచ్‌లతో పోల్చుకుంటే ఆసీస్‌తో పోరులో టీమ్ఇండియా మెరుగైన పోరాట పటిమ కనబరిచింది.

భారత్ తరఫున అమిత్ రోహిదాస్(15ని), జుగ్‌రాజ్‌సింగ్(43ని) చెరో గోల్ చేయగా, జోయల్ రింటాల(47ని, 56ని) ఆసీస్‌కు డబుల్ గోల్స్ అందించాడు. అయితే విజేతను నిర్ణయించేందుకు అనివార్యమైన పెనాల్టీ షూటౌట్‌లో భారత్‌పై ఆసీస్‌దే పైచేయి అయ్యింది. ఈ మ్యాచ్‌కు ముందు ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో టీమ్ఇండియా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది.



# 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 తెలుగు విజేతలు

70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2026 వేడుక ఫిబ్రవరి 21న కేరళలోని కొచ్చిలో అత్యంత వైభవంగా జరిగింది. -పుష్ప 2: ది రూల్- చిత్రంతో అల్లు అర్జున్ మరోసారి తన సత్తా చాటారు. ఈ వేడుకలో తెలుగు సినిమాకు సంబంధించిన పూర్తి విజేతల జాబితా ఆసక్తిని కలిగించింది. తెలుగు విజేతల వివరాలు పరిశీలిస్తే... ఉత్తమ చిత్రం- పుష్ప 2: ది రూల్, ఉత్తమ దర్శకుడు: సుకుమార్ (పుష్ప 2: ది రూల్), ఉత్తమ చిత్రం (విమర్శకులు): లక్కీ బాస్కర్ (వెంకీ అట్లూరి), ప్రధాన పాత్రలో ఉత్తమ నటుడు (మేల్): అల్లు అర్జున్ (పుష్ప 2: ది రూల్) , ఉత్తమ నటుడు (క్రిటిక్స్): తేజ సజ్జా (హను-మాన్), ప్రధాన పాత్రలో ఉత్తమ నటి- నివేథ థామస్ (35 చిన్న కథ కాదు), ఉత్తమ నటి (విమర్శకులు): కాజల్ అగర్వాల్ (సత్యభామ), ఉత్తమ సహాయ నటుడు (మేల్): అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ప్రకటన), ఉత్తమ సహాయ నటుడు (ఫీమేల్): అంజలి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి), ఉత్తమ మ్యూజిక్ ఆల్బమ్: దేవిశ్రీ ప్రసాద్: రాంజో ప్రసాద్ శాస్త్రి (చుట్టమల్లె - దేవర: పార్ట్ 1), ఉత్తమ నేపథ్య గాయకుడు (పురుషుడు): శ్రీ కృష్ణ (కుర్చి మడతపెట్టి - గుంటూరు కారం), ఉత్తమ నేపథ్య గాయని (మహిళ): శిల్పా రావు (చుట్టమల్లె - దేవర: పార్ట్ 1), ఉత్తమ డెబ్యూ డైరెక్టర్: యధు వంశీ (కమిటీ కుర్రోళ్లు) ఉత్తమ తొలి పురుషుడు: సందీప్ సరోజ్ (కమిటీ కుర్రోళ్లు) ఉత్తమ తొలి నటి: నయన్ సారిక (గం గం గణేశ), ఉత్తమ కొరియోగ్రఫీ: శేఖర్ మాస్టర్ (కూర్చి మడతపెట్టి - గుంటూరు కారం), ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: నితిన్ జిహానీ చౌదరి (కల్కి 2898 యాడ్), రామకృష్ణ ఉ మోనికా (పుష్ప 2: ది రూల్) తదితరులు పురస్కారాలు అందుకున్నారు. ప్రధాన విభాగాలైన ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీతం వంటి ముఖ్యమైన అవార్డులను ఈ చిత్రం కొల్లగొట్టింది. పుష్ప మొదటి భాగంతో జాతీయ అవార్డు, ఫిల్మ్‌ఫేర్ అందుకున్న బన్నీ ఇప్పుడు రెండో భాగంతో కూడా -ఉత్తమ నటుడు-గా బ్లాక్ లేడీ(పురస్కారం)ని సొంతం చేసుకుని రికార్డు సృష్టించారు. విమర్శకుల ప్రశంసలు పొందిన -లక్కీ భాస్కర్- ఉత్తమ చిత్రం(క్రిటిక్స్ విభాగం)గా నిలవగా, తేజ సజ్జ , కాజల్ అగర్వాల్ తమ నటనకు గుర్తింపు పొందారు. 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2026లో అల్లు అర్జున్ లాంటి దిగ్గజ హీరో సరసన తేజ సజ్జ లాంటి రైజింగ్ ట్యాలెంట్ పురస్కారం అందుకోవడం నిజంగా గ్రేట్. తన అద్భుతమైన నటనకు గాను తేజ సజ్జా తగిన గుర్తింపు పొందారు. హను-మాన్ చిత్రంలో హనుమంతు అనే సామాన్య యువకుడి నుంచి సూపర్ హీరోగా మారే పాత్రలో ఈ యు-వనటుడు చూపిన ప్రదర్శనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అందుకే క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ నటుడిగా గౌరవం దక్కింది. తేజ సజ్జా నేడు తన రేంజ్‌ను హనుమాన్ చిత్రంతో ఒక్కసారిగా పాన్-ఇండియా స్థాయికి పెంచుకున్నారు. కేవలం తేజ సజ్జకే కాకుండా, ఈ సినిమా ఫిలింఫేర్ 2026లోని పలు విభాగాల్లో గట్టి పోటీ ఇచ్చింది. విజువల్ ఎఫెక్ట్స్ , మేకింగ్ పరంగా ప్రశాంత్ వర్మ దర్శకత్వానికి కూడా మంచి గుర్తింపు లభించింది. తేజ సజ్జా మిరాయ్ కూడా వచ్చే ఏడాది అవార్డులలో సత్తా చాటుతుందని అంచనాలున్నాయి.





## సౌత్‌లో ప్యాడెడ్ బ్రాలు.. నార్త్‌లో నేపోటిజం పిచ్చి.. తాప్సీ

సౌత్ లో ఆశించిన స్టార్‌డమ్ అందుకోవడంలో తడబడిన తాప్సీ పన్ను, ఉత్తరాదిన మాత్రం తనదైన విలక్షణతతో హవా సాగిస్తోంది. ఇటీవల గ్లామర్ ఎలివేషన్ కంటే, తన మనసుకు నచ్చిన అవకాశాల్ని అందుకుంటోంది. తాప్సీ ఇటీవల ఎంతో కాన్ఫిడెన్స్ తో మాట్లాడుతోంది. తన మాటల మాయాజాలంతో హృదయాల్లోకి దూసుకెళుతోంది. నటి తాప్సీ పన్ను తన తాజా చిత్రం -అస్సీ- ప్రమోషన్లలో నేపోటిజం (వారసత్వం) గురించి, సినీపరిశ్రమలోని పలు కీలక విషయాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా అలియా భట్, సందీప్ రెడ్డి వంగా చిత్రాల గురించి తాప్సీ స్పందించిన తీరు చర్చనీయాంశంగా మారింది. తాప్సీ సంచలన వ్యాఖ్యలను పరిశీలిస్తే... నెపోటిజం గురించి అడిగిన ప్రశ్నకు తాప్సీ చాలా ప్రాక్టికల్‌గా సమాధానమిచ్చారు. నేపో కిడ్ అలియా భట్ గురించి మాట్లాడుతూ -గంగూబాయి కతియావాడి-లో అద్భుతంగా నటించింది. అందుకే అదే దర్శకుడితో తనకు మళ్ళీ అవకాశం వచ్చింది. దీన్ని ఎవరూ నెపోటిజం అనరు.. ఎందుకంటే అక్కడ టాలెంట్ ఉంది.. అని ప్రశంసించింది. అసలు సమస్య ఎప్పుడు వస్తుందంటే.. టాలెంట్ ఉన్నా లేకపోయినా కేవలం ఒకే వర్గం నుంచి వచ్చిన వారికే వరుసగా అవకాశాలు ఇస్తూ ఔట్‌సైడర్లను పట్టించుకోనప్పుడు మాత్రమే అది సమస్యగా మారుతుందని అన్నారు. మీ పోరాటం ఆ నేపో పిల్లలకు ప్రయోజనం చేకూర్చలేదా? మీరు కంగనాతో స్నేహం చేస్తారా? అని ప్రశ్నించగా, నాకు వాళ్ళ గురించి తెలియదు.. కానీ ఎవరో ఒకరు ప్రయోజనం పొంది ఉంటారు. నేను కంగనను కలిసినప్పుడల్లా ఆమె దగ్గరికి వెళ్లి గౌరవంగా పలకరిస్తానని తాప్సీ తెలిపారు. బాలీవుడ్‌లో అవుట్‌సైడర్ల పరిస్థితిపై తాప్సీ ఆవేదన వ్యక్తం చేశారు. మాకు స్టార్‌డమ్ ఎంజాయ్ చేసే స్టేజ్ ఉండదు. మేము ప్రతి సినిమాలో మమ్మల్ని మేము నిరూపించుకోవాల్సిందే. ఒక్క ఫ్లాప్ వచ్చినా మమ్మల్ని పక్కన పెట్టేస్తారని తాప్సీ అన్నారు. పరిశ్రమలో ఇన్‌సైడర్లు ఒకరికొకరు బాగా అండగా నిలుస్తారు. కానీ ఔట్‌సైడర్ల మధ్య కూడా పోటీ ఉంటుంది.. మేము ఒకరినొకరం అంతగా సపోర్ట్ చేసుకోలేము! అని వ్యాఖ్యానించారు. సందీప్ రెడ్డి వంగా చిత్రాలపై వస్తున్న విమర్శలపై తాప్సీ స్పందించారు. సినిమా వాళ్లు కూడా సాధారణ వ్యక్తులే.. వారి క్యారెక్టర్ లెవల్‌లో ఏమీ తేడా ఉండదు. సందీప్ రెడ్డి వంగా -యానిమల్- చిత్రంలో ఒక నెగటివ్ లేదా క్లిష్టమైన పాత్రను చూపించిన విధానాన్ని మెచ్చుకోవాలి. ఇదే రకమైన పాత్రను వేరే నిర్మాత హాస్యాస్పదంగా చూపించి ఉండవచ్చు. కానీ సందీప్ వంగా సినిమాలో దానిని చూపించిన విధానం ప్రశంసనీయం.. అని అన్నారు. దక్షిణాదిలో తరచుగా ప్యాడెడ్ బ్రా ధరించమని చెబుతారు.. సమస్య ఏమిటంటే దర్శకుడు సెట్‌లో ఎవరికి చెప్పాలి. సెట్‌లో ఒక పాటను చిత్రీకరిస్తున్నప్పుడు.. అందరూ తేడాను చూస్తున్నప్పుడు ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో ఊహించుకోండి! అని తాప్సీ అన్నారు. తాప్సీ నటించిన అస్సీ థియేటర్లలో ఆడుతోంది. తదుపరి వో లడ్కీ హై కహాన్, గాంధారి, హసీన్ దిల్‌రుబా 3 వంటి చిత్రాలలో నటిస్తోంది.

## అంజనాద్రిలో 'జై హనుమాన్'..

బ్లాక్ బస్టర్ మూవీ హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్ ప్రాజెక్ట్ తాజాగా ప్రారంభమైంది. సూపర్ హీరో, భక్తి, ఇతిహాసం ఎలిమెంట్స్ తో కూడిన స్టోరీతో రూపొందుతున్న ఆ చిత్రం పూజా కార్యక్రమాలు కర్ణాటకలో హంపి సమీపంలోని పవిత్ర క్షేత్రం అంజనాద్రి బెట్ట వద్ద గ్రాండ్ గా నిర్వహించారు మేకర్స్. మూవీ టీమ్ అంతా పాల్గొనగా, ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తక్కువ బడ్జెట్ తో రూపొందిన హనుమాన్ మూవీ బాక్సాఫీస్ వద్ద అంచనాలను మించి వసూళ్లు సాధించి.. సుమారు రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. భక్తి నేపథ్యంలో సూపర్ హీరో కాన్సెప్ట్ తో తీసిన ఆ సినిమా క్లైమాక్స్ లో హనుమంతుడి పాత్రను చూపించిన తీరు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. అదే స్టోరీని కాస్త పెంచి, భారీ స్కేల్ లో ఇప్పుడు జై హనుమాన్ ను రూపొందిస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ రూపొందిస్తున్న ఆ చిత్రం ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వస్తోంది. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడానికి చేసిన యాత్ర అనే ఇంట్రెస్టింగ్ స్టోరీ లైన్ తో కథ సాగనుందని తెలుస్తోంది. అయితే అంజనాద్రి బెట్టలో పూజలు నిర్వహించడానికి ప్రత్యేక కారణం కూడా ఉంది. పురాణాల ప్రకారం ఇదే హనుమంతుడు జన్మస్థలం అని విశ్వసిస్తారు. కొండపై ఉన్న హనుమాన్ ఆలయానికి చేరుకోవాలంటే దాదాపు 575 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. అక్కడ రాతితో చెక్కిన హనుమంతుడి విగ్రహం, సమీపంలో సీతారాముల ఆలయాలు భక్తులను ఆకట్టుకుంటాయి. అలాంటి ఆధ్యాత్మిక వాతావరణంలో షూటింగ్ ను ప్రారంభించడం ద్వారా సినిమాకు మంచి కలుగుతుందని మేకర్స్ భావించారు! ఏదేమైనా జై హనుమాన్ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మరి ఆ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.





## నిధి అగర్వాల్.. మళ్లీ శివాజీకి కౌంటరా?

హీరోయిన్ల డ్రెస్సింగ్ పై సీనియర్ యాక్టర్ శివాజీ చేసిన కామెంట్స్.. సోషల్ మీడియాలో మళ్లీ పెద్ద చర్చకు దారి తీశాయి. ఆ వ్యాఖ్యలకు పరోక్షంగా హీరోయిన్ నిధి అగర్వాల్ మరోసారి స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. గతంలో శివాజీ పేరు ఎత్తకుండా ఇన్ స్టాగ్రామ్ స్టోరీ పెట్టగా.. ఇప్పుడు పబ్లిక్ అప్పియరెన్స్ తో మళ్లీ కౌంటర్ ఇచ్చారని అంతా అభిప్రాయపడుతున్నారు. అసలేం జరిగిందంటే.. ఇటీవల జరిగిన దండోరా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో శివాజీ మాట్లాడుతూ హీరోయిన్లు పబ్లిక్ ఈవెంట్లకు వెళ్లేటప్పుడు కాస్త ట్రెడిషనల్ గా డ్రెస్సులు ధరించాలని సూచించారు. కొన్నిసార్లు అభ్యంతరకరమైన డ్రెస్సింగ్ వల్ల అభిమానులు అత్యుత్సాహంగా ప్రవర్తించే అవకాశముందని అభిప్రాయపడ్డారు. దీంతో ఆయన కామెంట్స్ పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మహిళల దుస్తులు కారణంగా చూపించడం సరైనది కాదని పలువురు నెటిజన్లు, సినీ ప్రముఖులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విమర్శలు పెరగడంతో శివాజీ తర్వాత తన మాటల వల్ల ఎవరైనా నొచ్చుకుంటే క్షమించాలని చెప్పారు. ఆ సందర్భంగా గతంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రస్తావించారు. ముఖ్యంగా నిధి అగర్వాల్ కు జరిగిన అసౌకర్యకర అనుభవాలు తనను కలచివేశాయని తెలిపారు. అందుకే జాగ్రత్తగా ఉండాలని చెప్పానని వివరణ ఇచ్చారు. హైదరాబాద్ లోని లులు మాల్ లో నిధి ఎదుర్కొన్న ఘటనను కూడా గుర్తు చేశారు. అలాగే హీరోయిన్ సమంతకు ఈవెంట్లలో ఎదురైన ఇబ్బందులు ప్రస్తావించారు. అయితే ఆ వ్యాఖ్యల తర్వాత నిధి అగర్వాల్ తన ఇన్ స్టాగ్రామ్ లో చేసిన పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. బాధితురాలినే నిందించడం సానుభూతి కాదని, అలాంటి వ్యాఖ్యలు తప్పుదోవ పట్టిస్తాయంటూ స్టోరీ పెట్టారు. ఎవరినీ నేరుగా ఉద్దేశించకపోయినా, ఆ పోస్ట్ శివాజీ కామెంట్స్ కు కౌంటర్ గా భావిస్తూ నెటిజన్లు చర్చించుకున్నారు. అదే సమయంలో రీసెంట్ గా నిధి ఒక ఈవెంట్ కు స్టైలిష్ మోడ్రన్ డ్రెస్ లో హాజరైన వీడియో వైరల్ అవుతోంది. దీంతో డ్రెస్సింగ్ తోనే తన సమాధానంగా చూపించిందంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలో వారి వ్యక్తిగత ఎంపిక అని, దానిని తప్పుబట్టడం సరైంది కాదని పలువురు మద్దతు తెలుపుతున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463